తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
08 జూన్2024
సంపుటి : 02
సంచిక :5
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం



- ఎన్‌డీఏ అంటేనే సుపరిపాలన
- భారత్ స్ఫూర్తిని నిలిపిన కూటమి ఇది
- ఇది విజయవంతమైన భాగస్వామ్యం
- ఎన్‌డిఎ భేటీలో ప్రధాని మోడీ ఉద్ఘాటన

తరంగాలు-న్యూఢిల్లీ,

ఎన్డీయే అంటేనే సుపరిపాలన. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. మనది అత్యంత విజయవంతమైన భాగస్వామ్యం' అని నరేంద్రమోదీ అన్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. ఇందులో తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో ఈ కూటమి దేశాన్ని మూడుసార్లు ఐదేళ్లు పాలించింది. మరోసారి ఐదేళ్ల పాలనకు ప్రజలకు అవకాశమిచ్చారు. దేశం కోసం నిబద్ధత కలిగిన బృందం ఇది. ఎన్డీయే అంటేనే సుపరిపాలన. పేదల సంక్షేమమే మనందరి ప్రథమ కర్తవ్యం. దేశ అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించాం. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం -మిగతా 2 లో



## భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది.

- యుద్ధ ప్రాతిపదికన పార్వతి బ్యారేజ్ పునరుద్ధరణ పనులు
- ప్రతి పనికి నిర్దిష్ట సమయం నిర్దేశిరచుకోవాలి
- డ్యామ్ సెఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం బ్యారెజ్ పునరుద్ధరణ
- బ్యారేజ్ వల్ల వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు
- నిర్మాణ సంస్థలకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం
- అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలన
- 94 వేల కోట్లతో కట్టినా పనికిరాకుండా పోయిందన్న ఉత్తమ్

తరంగాలు-కరీంనగర్,

కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బ తిన్న చోట్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని నిర్మాణ సంస్థలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికల కోడ్ ముగియడంతో అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల పరిశీలనకు మంత్రి ఉత్తమ్ వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి -మిగతా 2 లో



## నీట్ ఫలితాల్లో అవకతవకలు

- వెంటనే విచారణకు ఆదేశించాలి
- కాంగ్రెస్ కార్యదర్శి ప్రియాంక డిమాండ్

తరంగాలు-న్యూఢిల్లీ,

నీట్-2024 ఫలితాల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. దీనిపై వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని వెంటనే దర్యాప్తు -మిగతా 2 లో

## ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి





- ఖజానా లోటుపై ప్రభుత్వం సమీక్ష
- ఎల్‌ఆర్‌ఎస్ క్లీయర్ చేయాలని నిర్ణయం
- వివిధ శాఖాధికారులతో భట్టి సమీక్ష

తరంగాలు-హైదరాబాద్,

ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థతి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న -మిగతా 2 లో



## ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం

-ప్రజాభవన్‌లో కార్యక్రమం పునఃప్రారంభంలో చిన్నారెడ్డి

హైదరాబాద్,


సార్వత్రిక ఎన్నికల పక్రియ ముగియడంతో పాలనా పరమైన అడ్డంకులు తొలగాయని, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నా రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నుంచి పునః ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి -మిగతా 2 లో



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం

తరంగాలు-హైదరాబాద్

హెూరాహెూరీగా సాగిన నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎట్టకేలకు ఫలితం వచ్చేసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ గెలుపొందారు. మూడు రోజులుగా సాగిన కౌంటింగ్ ప్రక్రియలో.. మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో 43 మందితో పాటు బీజేపీ అభ్యర్థిని కూడా ఎలిమినేట్ చేయగా.. చివరికి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి కూడా ఎలిమినేషన్ కావడంతో చివరికి తీన్మార్ మలన్నన్నే విజయం వరించింది. రెండో ప్రాధాన్యత ఓటులో మల్లన్నకు రాకేశ్ రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ -మిగతా 2 లో



## రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు

- ఓడిన నేతలకు రక్షణ లేకుండా పోయింది
- ట్విట్టర్‌లో జగన్ ఆవేదన

తరంగాలు-అమరావతి,

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలిపోయాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోషల్ -మిగతా 2 లో

## పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

- బెయిల్ మంజూరు చేసిన కర్నాటక కోర్టు

తరంగాలు-బెంగళూరు,

'పరువునష్టం కలిగించే' ప్రకటనలు వేయించినందుకు బిజెపి కర్నాటక శాఖ దాఖలు చేసిన కేసు సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెంగళూరులోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచురించిన ప్రకటనల్లో రాష్ట్రంలోని అప్పటి బిజెపి ప్రభుత్వం తన 2019- 2023 పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. పరువునష్టం కేసు సందర్భంగా కర్నాటక ముఖ్యమంత్రి -మిగతా 2 లో



# నీట్ ఫలితాల్లో అవకతవకలు

(మొదటి తరువాయి)

చేపట్టాలని డిమాండ్ చేశారు. తొలుత నీట్ ప్రశ్నాపత్రం లీకైందన్న ఆమె... ఇప్పుడు ఫలితాల్లోనూ కుంభకోణం జరిగినట్లు విద్యార్థులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. ఈమేరకు తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు ఆమె చెప్పారు. వీటన్నింటినీ నివృత్తి చేయాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మరోవైపు నీట్ ఫలితాల వెల్లడి తర్వాత పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంపై ప్రియాంక దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. నీట్ పేపర్ లీకేజీ ఆరోపణలపై అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. ' లక్షలాది మంది విద్యార్థుల గోడును ఈ ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోంది. నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు జరిగాయని పదేపదే మొత్తుకుంటున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. దర్యాప్తు చేపట్టి వాళ్ల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?' అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. నీట్ పరీక్ష ఫలితాలపై పలువురు అభ్యర్థులు, తల్లిదండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. జూన్ 4న వెలువడిన నీట్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. అందులో ఒకే కేంద్రంలో పరీక్ష రాసిన ఆరుగురికి 720కి 720 మార్కులు రావడం గమనార్హం. మరోవైపు నీట్ పరీక్ష పేపర్ లీకైనట్లు వార్తలు గుప్పుమన్నాయి. అయితే, దీనిని తప్పుడు ప్రచారంగా ఎన్‌టీఏ కొట్టి పారేసింది. మే 5న సాయంత్రం 4 గంటల సమయంలో ప్రశ్నపత్రం ఇంటర్నెట్‌లో హల్‌చల్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆ సమయానికే దేశవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పరీక్ష మొదలైపోయిందని, అందువల్ల ప్రశ్నపత్రం లీక్
కాలేదని క్లారిటీ ఇచ్చింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం

(మొదటి తరువాయి)

చేరుకోకపోయినా మల్లన్న విజయం సాధించటం గమనార్హం. అయితే.. ముందు నుంచీ తీన్మార్ మల్లన్న ఆధిక్యం చూపించారు. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఏ రౌండ్‌లోనూ పోటీ ఇవ్వలేకపోయారు. చివరకు రాకేశ్ రెడ్డి ఎలిమినేషన్ కావడంతోనే తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైంది. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటన చేశారు.

## రాష్ట్రంలో కుప్పకూలిన రాజ్యాంగ వ్యవస్థలు

(మొదటి తరువాయి)

మీడియాలో ట్వీట్ చేశారు. చంద్రబాబు రాజకీయ కక్షసాధింపులతో ప్రజాస్వామ్యానికే పెనుముప్పు వచ్చింది, టీడీపీ యథేచ్ఛ దాడులతో ఆటవిక పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. యంత్రాంగం మొత్తం నిర్వీర్యం అయిపోయింది అని ఆరోపించిన ఆయన
వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలపైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారని అన్నారు. పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు రక్షణెలి లేకుండా పోయిందని అంటూ వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్ ఇళ్లపై టీటీపీ కార్యకర్తల దాడిని పరోక్షముగా ప్రస్తావించారు. ఉన్నత చదవులకు కేంద్రాలైన యూనివర్శిటీల్లో ఆచార్యులపై దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అంటూ ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీకాంత్ రెడ్డి మీద పలువురు నిరసనకు దిగిన అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. గడచిన ఐదేళ్లలో పాలనా సంస్కరణలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాతులన్నింటినీ దెబ్బతీసి కేవలం మూడురోజుల్లోనే హింసాయుత రాష్ట్రంగా మార్చారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి, పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోందని, గౌరవ గవర్నర్ జోక్యం చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు, నా అక్కచె÷-లెమ్మలకు వైసీపీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నానని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం



అమలు కారణంగా సుమారు 3 నెలల సుదీర్ఘ విరామం తరువాత ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. అన్ని విభాగాలకు సంబందించి మొత్తం 373 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120 దరఖాస్తులు, విధ్యా శాఖకు సంబందించి 43, మున్సిపల్ శాఖకు సంబందించి 43, హోం
శాఖకు సంబందించి 29, పౌరసరఫరాల శాఖకు సంబందించి 18, ఇతర శాఖలకు సంబందించి 120 దరఖాస్తులు అందినట్లు ప్రజావాణి అధికార వర్గాలు తెలిపాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.

# పేదల సంక్షేమమే మనందరి కర్తవ్యం

(మొదటి తరువాయి)

చేసి తీరుతాం. మన కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుంది. ఎన్నికల ముందు పొత్తు పెట్టుకున్న కూటమి ఇంతగా ఎప్పుడూ విజయవంతం కాలేదు. ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే సంఖ్యాబలం అవసరం. దేశాన్ని నడపాలంటే సర్వసమ్మతం కావాలి. కూటమిలో పరస్పర విశ్వాసమే ప్రధానం. అన్ని అంశాల్లో ఏకగ్రీవ నిర్ణయాలే లక్ష్యం' అని మోదీ అన్నారు. ఇక ఔఆం అంటే 'న్యూ ఇండియా, డెవలప్డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు. దక్షిణాది ప్రజలు ఎన్డీయేను ఆదరించారు. కర్ణాటక, తెలంగాణలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రభుత్వాలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు అండగా నిలిచారు. తమిళనాడులో సీట్లు గెలవలేకపోయినా ఓట్లు పెరిగాయి. కేరళలోనూ మా కార్యకర్తలు ఎన్నో బలిదానాలు చేశారు. తొలిసారి అక్కడి నుంచి మా ప్రతినిధి సభలో అడుగుపెడుతున్నారు. అరుణాచల్, సిక్కింలో క్లీన్‌స్వీప్ చేశాం. ఏపీ ప్రజలు కూటమికి పెద్ద ఎత్తున మద్దతిచ్చారు. చంద్రబాబుతో కలిసి చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నాం. ఏపీలో ఇంత భారీ విజయం ప్రజల ఆకాంక్షలను అద్దం పట్టిందని మోదీ కొనియాడారు. ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం సాధించింది. అయినా కూడా విపక్షాలు మన విజయాన్ని తిరస్కరించేందుకు ప్రయత్నించాయి. మనం ఓడిపోయామని చిత్రీకరించాలని చూశాయి. కానీ, మనకు ఓటమి లేదని దేశ ప్రజలకు తెలుసు. ఎన్నికల ముందు ఈవీఎంలను కొందరు సందేహించారు. ఫలితాల తర్వాత అవన్నీ పటాపంచలయ్యాయి. ఇకనైనా విపక్షాలు పార్లమెంట్‌లోకి వచ్చి చర్చల్లో పాల్గొంటాయని భావిస్తున్నానని మోదీ చురకలంటించారు

# భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది.

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వల్ల కాళేశ్వరంపై రివ్యూ జరగలేదు. భారాస హయాంలోనే మేడిగడ్డ కుంగింది. రూ.94 వేల కోట్లు అప్పు చేసి కట్టిన ప్రాజెక్టు కుంగిపోతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీని సంప్రదించి పరిశీలన చేయమని కోరాం. నిపుణుల కమిటీ కొన్ని సూచనలు చేసింది. మేడిగడ్డ కుంగిన వెంటనే గేట్లు ఎత్తి ఉంటే ఇంత డ్యామేజీ జరిగేది కాదని తేల్చింది. దెబ్బతిన్న చోట్ల కొన్ని రిపేర్లు చేసి అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల మూడు బ్యారేజీల గేట్లు ఎత్తిపెట్టాలని చెప్పింది. ఆ పనుల పరిశీలన చేయడానికి వచ్చా. మేడిగడ్డ, అన్నారం వద్ద పనులు వేగంగా జరుగుతున్నాయి. సుందిళ్ల బ్యారేజీ పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో వేగవంతం చేయాలని చెప్పాం. వర్షాలకు ముందే పనులు పూర్తి కావాలని నిర్మాణ సంస్థలను ఆదేశించాం. తుమ్మడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మిస్తాం అని ఉత్తమ్ చెప్పారు. రిపేర్లు చేసినా బ్యారేజీల గేట్లు ఎత్తాల్సిందే నన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరంలోని బ్యారేజీలను పరిశీలించిన ఉత్తమ్.. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. నిపుణుల కమిటీ సూచనలు ఇచ్చే వరకు గేట్లు ఓపెన్ చేస్తామని చెప్పారు. కేసీఆరేమో నీళ్లు స్టోరేజ్ చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు.. ఎన్డీఎస్ఏ వద్దంటోందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు ఉత్తమ్. సుందిళ్లలో నవయుగ కంపెనీ పనుల్లో ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని నవయుగ కంపెనీ ప్రతినిధులను హెచ్చరించామన్నారు. కాంట్రాక్టు నిర్మాణ సంస్థల ఖర్చుతోనే ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు జరుగుతున్నాయని చెప్పారు. ఎల్లంపల్లికి నీటిని ఎత్తి పోయవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే మేడిగడ్డ కుంగిందన్నారు. పాలమూరు రంగారెడ్డికి 20 వేల కోట్లు ఖర్చు పెట్టి ఎకరాకు నీళ్ళియ్యలేదన్నారు. ఎన్నికల కోడ్ ఉండటంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ చేయలేదన్నారు ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది.. 90వేల కోట్లకు వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫలితాలు చూసిన తర్వాత కేసిఆర్ గురించి మాట్లాడుకోడం వేస్ట్ అని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు నీళ్లు వచ్చే ప్రాజెక్ట్ చేపట్టడతామని చెప్పారు. ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు బ్యారేజ్ ల సందర్శనలో భాగంగా శుక్రవారం తొలుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంథని మండలం సిరిపురం గ్రామం వద్ద నిర్మించిన సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను సందర్శించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ ను ఆసాంతం మంత్రి పరిశీలించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అవసరమైన మేర అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని మంత్రి అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. బ్యారేజ్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని, ప్రతి పనికి సంబంధించి నిర్దేశిత సమయాన్ని నిర్దేశించుకొని దానిలోపు ఆ పని పూర్తి చేసే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని, ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలని మంత్రి ఆదేశించారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ సమీపంలో గల పంప్ హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రివర్యులు తో కలిసి అంచనా వేసి వాటి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ప్రాజెక్టు ఈ.ఎన్.సి అనిల్ కుమార్ జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు. రాబోయే వానాకాలంలో మూడు బ్యారేజీల సంరక్షణకు, తదుపరి ఎటువంటి డ్యామేజీ జరగకుండా పనులు చేపట్టామని ఈఎన్సీ తెలిపారు. సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ వద్ద కొట్టుకుపోయిన ఇసుక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని , జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం జియో ఫిజికల్, జియో టెక్నికల్ జనరల్ పరీక్షలు నిర్వహించి కొట్టుకుపోయిన ఇసుకను అంచనా వేసి వాటిని పునరుద్ధరించి బ్యారేజ్ ఎటువంటి మరమ్మత్తుకు గురికాకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, మంత్రి ఆదేశాల మేరకు పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేసి రాబోయే పది రోజుల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని ఈఎన్సీ అన్నారు.

# ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి

(మొదటి తరువాయి)

ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ పక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమీక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

(మొదటి తరువాయి)

సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఈ నెల 1న కోర్టుకు హాజరైనప్పుడు వారికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 7న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని రాహుల్ గాంధీని న్యాయమూర్తి కెఎన్ శివకుమార్ ఆ రోజు ఆదేశించారు. గత రెండు విచారణలకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరినందుకు రాహుల్ గాంధీ శుక్రవారం క్షమాపణ తెలియజేశారు. కోర్టు ఆయన క్షమాపణను అంగీకరించి రూ. 75 లక్షల ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీతో పాటు సిద్ధరామయ్య, శివకుమార్ కూడా కోర్టుకు హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్నాటకలోని అన్ని ప్రధాన స్రవంతి దినపత్రికల్లో నిరుడు మే 5న నిందితులు 'అవినీతి రేటు కార్డు', '40 శాతం కమిషన్ సర్కార్' శీర్షిక కింద జారీ చేసిన ప్రకటనల్లో తప్పుడు, నిర్లక్షపూరిత ఆరోపణలు చేశారని నిరుడు జూన్‌లో దాఖలు చేసిన ఫిర్యాదులో బిజెపి ఆరోపించింది. కెపిసిసి అధ్యక్ష హోదాలో శివకుమార్, శాసనసభలో అప్పటి ప్రతిపక్ష నాయకుని హోదాలో సిద్దరామయ్య ద్వారా కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) ఆ ప్రకటనలు జారీ చేసిందని బిజెపి తన ఫిర్యాదులో ఆరోపించింది. రాహుల్ గాంధీ ఆ 'పరువునష్టం కలిగించే ప్రకటన'ను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో పొందుపరిచారని బిజెపి పేర్కొన్నది. రాహుల్ గాంధీ స్వయంగా కోర్టు ముందు హాజరైన తరువాత బిజెపి 'ఎక్స్' పోస్ట్‌లో వ్యాఖ్యానిస్తూ, 'నేషనల్ హెరాల్డ్ కేసులో బెయిల్‌పై విడుదలైన నిందితుడు రాహుల్ గాంధీ ! నమ్మ బెంగళూరుకు మీకు స్వాగతం. కర్నాటకలోని మా నేతలపై మీరు ఉపయోగించిన, ఇప్పటి వరకు మీరు రుజువు చేయలేకపోయిన తప్పుదారి పట్టించే, పరువునష్టం పూర్వక ప్రకటనలకు సంబంధించి భారతీయ చట్టాల పరిణామాలను అనుభవించేందుకు మీకు స్వాగతం పలుకుతున్నాం' అని పేర్కొన్నది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపిన...

## -వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ లోక్ సభ స్థానాన్ని కైవసం చేసుకోవడంలో వర్ధన్నపేట నియోజకవర్గం క్రియాశీలక పాత్ర పోషించి భారీ మెజారిటీ తీసుకురావటంలో కృషి చేసిన సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్,మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నమోదులు పెరిగేలా చర్యలు తీసుకోవాలి

## -అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, మెరుగైన విద్యా బోధనతో పిల్లల తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో బడిబాట కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క పిల్లవాడు పాఠశాలలో నమోదయ్యే దిశగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం జూన్ 6 నుంచి జూన్ 19 వరకు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించిన వసతులు, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న




మెరుగైన ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మెరుగైన నాణ్యత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెబుతారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క సంపూర్ణ అభివృద్ధిపై దృష్టి పెట్టడం జరుగుతుందని, బట్టిపట్టే విధానం కాకుండా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థమయ్యే దిశగా వారికి వివరిస కొత్త బోధనా పద్ధతులను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రయివేటు పాఠశాలల కంటే మెరుగ్గా ఉత్తీర్ణత ఫలితాలు వస్తున్నట్లు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా అందించడంతో పాటు వారికి అవసరమైన యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ వినోద్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి సత్యనారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంగమాంబ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- అనుమతులు లేకుండా పుస్తకాల అమ్ముతున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి ప్రభుత్వ ఆదేశాలను బేకతారు చేస్తూ యధేచ్ఛగా ాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, టై బెల్ట్, యూనిఫామ్స్ అమ్ముతూ తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.
-ఎస్ఎఫ్ఐ - ఏఐఎస్ఎఫ్ - పిడిఎస్ యు - విజెఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**మహబూబాబాద్ / తరంగాలు న్యూస్**
మహబూబాబాద్ పట్టణంలో స్థానికంగా ఉన్న మహర్షి పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ,ఎలాంటి అనుమతులు లేకుండా ,విచ్చలవిడిగా తాము నిర్ణయించిన రేటు ప్రకారం పుస్తకాలు , నోట్ బుక్స్ ,టై బెల్ట్,యునిపామ్స్ అమ్ముతున్నారని , వెంటనే ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి



వెలుగు శ్రవణ్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి దేవందర్, వి జె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈర్గు మనోజ్ లులి డిమాండ్ చేశారు...... శుక్రవారం మహర్షి పాఠశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు..పాటశాల యాజమాన్యం తో తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.. ఇదేమిటి అమ్మడం నేరం అని ప్రశ్నిస్తే ? - మీరేం చేసుకుంటారో చేసుకోండి అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ స్కూళ్లపై ఉక్కు పాదం మోపాలని వారు డిమాండ్ చేశారు..... పాఠశాలలో పునః ప్రారంభం కాకముందే పిల్లల తల్లిదండ్రులకు తక్షణమే పాఠ్య పుస్తకాలు తీసుకోవాలని మెసేజ్ రూపంలో పంపిస్తు,పుస్తకాలు సకాలంలో తీసుకొని యెడల, పిల్లల అడ్మిషన్ క్యాన్సిల్ అవుతుంది అంటూ తల్లిదండ్రులను వేధిస్తున్నారని,తాజాగా ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ లో ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు అమ్మకూడాదని చెప్పిన ఉత్తర్వులను బేఖాతర్ చేస్తున్న మహర్షి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు.... మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్స్ పై విద్యాధికారులు స్పెషల్ రైడ్స్ చేయాలని - ఆదేశాలను బేకతారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు .లేని యెడల విద్యార్థులను సమీకరించి జిల్లా విద్యాశాఖ ఆఫీసు ముట్టడి చేస్తామని హెచ్చరించారు.... అనంతరం విద్యాశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించి, పుస్తకాల్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.....దాంతో పాటు జిల్లాలో అనుమతులు లేకుండా పుస్తకాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుగలోతు సూర్య ప్రకాష్,జ్యోతి బాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మేక వెంకటేష్, వికాస్,సాయి, కిరణ్,తరుణ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపిన...

## - నరుకుడు వెంకటయ్య



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
నూతనంగా ఎంపీ గా కడియం కావ్య గెలుపొందిన సందర్భంగా వారి నివాసంలో ఎంపి కడియం కావ్య తో పాటు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కడియం కావ్యకు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ దళిత ,బడుగు బలహీనవర్గాలు,నిమ్న కులాల వారి సంక్షేమం కొరకు పాటుపడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కందికా ఎల్లస్వామి , తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సమస్యలు పరిష్కరించాలి

## -ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజును కలిసిన....
## - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు...



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారి సమస్యలను పరిష్కరించాలని పలు సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నీతోనే జన్మ పాటను విడుదల చేసిన

## -ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...





**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలోని హాజ్రత్ నురుద్దీన్ ఖదీర్ బాబా దర్గాలో చాదర్ సమర్పించి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం వరంగల్ భాష ఆధ్వర్యంలో నిర్మించిన నీ తోనే జన్మ పాటను విడుదల చేసి నటీనటులకు, పాట చిత్రీకరించిన యూనిట్ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శిభారాణి - అనిల్ కుమార్, జిల్లా నాయకులు నల్గొండ రమేష్ గౌడ్, పరమేష్, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ బుద్ధ వెంకన్న 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, పార్టీ నాయకులు జన్ను అరుణాకర్, ఎస్.కె జావిద్, పురాణం రవి, ముచ్చర్ల స్టాలిన్, పైసా మహేష్, బూర సారంగపాణి, వినయ్, శివ, కుమార్ మైనారిటీ సభ్యులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మన్నికగా ఉండే యూనిఫామ్స్ కు

## -జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కొనిజర్ల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా స్వయం సహాయక బృందాలచే పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఎన్ని యూనిఫామ్స్ కుట్టడానికి ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు ఇచ్చినవన్ని పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను నాణ్యమైన దారంతో మన్నికగా కుట్టాలని సూచించారు. బటన్, కాజా యంత్రాలతో బటన్లు, కాజాలు వేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన యూనిఫామ్ కుట్టే పనే కాక, ప్రయివేటుగా బట్టలు కుట్టే పనిని కొనసాగించాలన్నారు. రెగ్యులర్ గా ప్యాంట్, షర్ట్ లు కుట్టడం చేయాలని, లోకల్ మార్కెట్ లో డిమాండ్ ఉన్న దుస్తుల తయారీకి ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్యామ్సన్, కొనిజర్ల ఎంపిడివో రోజారాణి, ఏపీఎం సుశీల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పర్వతాపుర్ శివారులో డీజిల్ ట్యాంకర్ బోల్తా



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలం పెద్ద పర్వతాపూర్ గ్రామ శివారులో శుక్రవారం డీజిల్ ట్యాంకర్ (లారీ) బోల్తా పడింది. డీజీల్ ట్యాంకర్ బోల్తా పడటంతో ట్యాంకర్ నుండి లికేజీ అవుతున్న డీజీల్ ను తీసుకేళ్ళడం కోసం బకెట్లు, డబ్బాలు పట్టుకుని ఎగబడిన అక్కడి జనం.

# రోగులను లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న మహిళ దొంగ అరెస్ట్

**తరంగాలు/ వరంగల్ జిల్లా ప్రతినిధి:**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి మహిళా రోగులను లక్ష్యంగా చేసుకొని గొలుసు చోరీ లకు పాల్పడుతున్న మహిళా దొంగ ను మట్టేవాడ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మహిళా కిలాడీ నుండి పోలీసులు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన 35 గ్రాముల బంగారు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబందించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలు వెల్లడిస్తూ కరీంనగర్ జిల్లా, ముల్కనూర్ గ్రామానికి చెందిన తురసటి శారద (50) సులభం డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో చికిత్స కోసం ఒంటరిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఒంటరి రోగులతో పరిచయం పెంచుకొని వారితో చనువు వుంటూ సదరు మహిళా రోగులను నిందితురాలు నిర్మానుష్యమైన ప్రదేశాలకు తీసుకవేళ్ళి అక్కడ మహిళా రోగులను అదును చూసుకొని బెదిరింపులు పాల్పడంతో పాటు కొట్టి వారి ఒంటిపై వున్న బంగారు ఆభరణాలు చోరీ పాల్పడేది. ఇదే తరహాలో



నిందితురాలు గత నెల 28వ తేదిన చికిత్స కోసం యం. జి. యం కు వచ్చిన మహిళా రోగి వద్ద బంగారు గొలుసును చోరి చేసింది. ఈ సంఘటన పై భాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన మట్టేవాడ పోలీసులు కేసు నమోదు కొని ఇన్స్ స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని మట్టేవాడ నిందితురాలిని గుర్తించడం జరిగింది. నిందితురాలు మరో మారు చోరీ చేసేందుకు యం. జి. యంకు వచ్చినట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో ఎస్. ఐ విఠల్ తన సిబ్బందితో వెళ్ళి నిందితురాలిని అదుపులోకి విచారించగా నిందితురాలు నేరాన్ని అంగీకరించడంతో పాటు గతంలో ఎల్కతుర్తి, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడినట్లుగా అంగీకరించడంతో పాటు ఆమె ఇచ్చిన సమాచారంతో చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకొని మహిళా దొంగ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనలో నిందితురాలిని పట్టుకోవడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన మట్టేవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్. ఐ విఠల్, కానిస్టేబుళ్ళు ఆలీ, హరికాంత్, రాజేందర్, మహిళా కానిస్టేబుల్ రమ్యలను వరంగల్ ఏసీపీ అభినందించారు.

# ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ను కలిసిన

**–ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మేట మహేందర్ గౌడ్...**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపే**
హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవడంలో వర్ధన్నపేట నియోజకవర్గం క్రియాశీలక పాత్ర పోషించి ఎంపీ కడియం కావ్యకు భారీ మెజారిటీ తీసుకురావటంలో కృషి చేసిన సందర్భంగా ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మేట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, టిపిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ మార్నెని వెంకటేశ్వరరావు, పంతిని గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి




**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని తిమ్మాపూరం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ బడి బయట పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారి తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాలలో ఉచితంగా పుస్తకాలను, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి,బడి బయటి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**–“ప్యార లీగల్ వాలంటీర్ శ్రీశైలం”**



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కోర్టు పరిధిలోని కేసులను నేడు(తేదీ : 8 - 6 - 2024 శనివారం రోజున)జరిగేటటువంటి జాతీయ లోక్ అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నీడ్స్ ఎన్జీవో ప్యార లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం ఒక ప్రకటనలో కోరారు. లోక్ అదాలత్ లో యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, భూ తగాదాలు, వివాహ సంబంధం మరియు చిన్న చిన్న దొంగ తనాలు ట్రాఫిక్ చలాన్లు డ్రంక్ అండ్ అండ్ డ్రైవ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని ఆయన అన్నారు. నేడు నిర్వహించె లోక్ అదాలత్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక చేయూత



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వనం సుగుణమ్మ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పోతాగని మల్లేష్, నాయకులు జన్నాయికోడె యుగేందర్, బూడిద శేఖర్,రంగ శ్రీను,రాచమల్ల బలరాం, వనం నరసయ్య, చంద్రయ్య, యాదయ్య, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తాం

**‘–‘ఓడినా లక్ష్యాన్ని సాధించాం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం”**

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**
లోకసభ ఎన్నికల్లో భువనగిరి నుండి సిపిఎం పార్టీ పోటీ చేసి, ఓడిపోయినప్పటికి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని , పార్టీ విశిష్టతను ప్రజల్లోకి, తీసుక వెళ్ళాలనే, లక్ష్యాన్ని సాధించామని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ళ గ్రామంలో శుక్రవారం రోజు సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం తుమ్మలగూడెం యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పెట్టుబడి దారి పార్టీలు, కులం, మతం, డబ్బులు, మద్యం, విచ్చల విడిగా, ఉపయోగించినా, సిపిఎం పార్టీ మాత్రం, ప్రజా పోరాటాల అదారంగా ఎన్నికల బరిలో నిలిచిందని, ఎన్నికల్లో పోటి చేయడానికి ప్రజలే, సిపిఎం పార్టీకి విరాళాలు ఇచ్చి, ఓట్లు వేశారాని తెలిపారు. ఎన్నికల్లో పోటి చేయడం ద్వారా,



కార్యకర్తలను కదిలించి, సిపిఎం పార్టీ ప్రజల్లోకి వెళ్ళగలిగిందని, ప్రజాసమస్యలపై పోరాటాలను, పోరాటాలలో వచ్చిన ఫలితాలను, ప్రజలకు వివరించేటమే కాక, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను, మతోన్మాద, రాజకీయాలను, ప్రజల్లోకి తీసుకెళ్ళా గలిగామని, అన్నారు. గతం కంటే ఎక్కువగా, ఓట్లేసి ఆదరించిన ప్రజలకు, సహాయ సహకారాలు అందించిన పత్రికా ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిస్కారం కోసం, పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి టి యాదయ్య , మాజీ ఉపసర్పంచ్ మాద్రిపల్లి మల్లయ్య, కూరెళ్ల నర్సయ్య , పొన్నం రాజమాల్లు, భాషబోయినా ఐలయ్య, భాశబోయిన చిన్న బుగ్గయ్య, పొన్నం అండాలు,కప్పల లక్మి, తుమ్మలగూడెం బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరదల వలన ప్రాణనష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- గత ఏడాది వరదల కారణంగా ముంపుకు గురైన గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలి**
**- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**ములుగు- తరంగాలు న్యూస్**
వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు



కోల్పోయిన పరిస్థితి ఈ ఏడాది ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న చెరువులు కుంటలు పరిశీలించి ఏమైనా మరమత్తులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేస్తానని అధికారులకు సూచించారు కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలి గోదావరి జంపన్న వాగు ఉదృతి మూలాన గత ఏడాది అనేక గ్రామాల్లో నీరు చేరి ముంపుకు గురైన పరిస్థితి నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముంపుకు గల కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు మారేడు గుండ చెరువు కట్ట నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరూ పని చేయాలని అధికారులకు సూచన చేశారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
ఎరా ఒరేయ్ అంటూ పలకరించుకునే చిన్ననాటి దోస్తులంతా 22 సంవత్సరాల తరువాత ఒకే చోట కలుసుకున్నారు, వారి కలయికకు చందేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ వేదిక అయింది. యాదాద్రి భువనగిరి భువనగిరి జిల్లా మోటకొండురూ మండలంలోని చందేపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్న త పాటశాలలో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాటశాల ఆవరణలో గురువారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదట పరిచయ కార్యక్రమంతో మొదలయిన కార్యక్రమం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు, పాటశాల మొత్తం




తిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ నవీన్ రెడ్డి లాలు వీరయ్య ఆంజనేయులు జానయ్య విజయ్ విద్యార్థులు నరేష్ బాబు సంజీవ శ్రీను సంతోష్ నవీన్ నరసింహులు అంజిరెడ్డి గణేష్ తిరుమల బాలకృష్ణ సుచరిత రమాదేవి రజని మంజుల అనిత అరుణ స్వరూప మంజుల సావిత్రి కళ్యాణి జహంగీర్ బి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి





-ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కానుపులను చేయాలి.
-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి

**మహబూబాబాద్/ తరంగాలు న్యూస్**

వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి పేర్కొన్నారు శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని, స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిర్శనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని పేరుకొన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూవ్యాధులు ప్రబలకుండా చూసుకోవడానికి ముందస్తు ప్రణాలికలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధిలో సాధారణ కాన్పులను చేయాలని వైద్యాధికారికి మరియు స్టాఫ్ నర్సుకు ఆదేశించారు. సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలము సీజన్ లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలని ఆమె పేరుకొన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న టిబి స్పూటం క్యాంప్ ను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి , జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్ఈఓ బిక్షపతి, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిట్టు డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు ప్రతినిధి /ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున స్థానిక బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిట్టు డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య .ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, సీనియర్ నాయకులు కట్టె గుమ్ముల సాగర్ రెడ్డి, చింతలపాణి శ్రీనివాసరెడ్డి, నీలం వెంకటస్వామి, వల్లపు ఉప్పలయ్య, కూళ్ళ నరసింహులు, జెట్టాసిద్దులు, ఎండి గౌస్, దారపు శంకర్, ఆలేటి అనిల్, రాపోలు ప్రకాష్, యూత్ నాయకులు కలకుంట్ల లోకేష్, కాసం భాస్కర్, ఎండి బాబా, బరిగే శ్రీనివాస్, జామీద్, షాప్ యజమానులు క్రిస్టఫర్, దీక్షిత్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి గా తీన్మార్ మల్లన్న విజయం సాధించడం పట్ల హర్షం

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



ఎం ఎల్ సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న విజయం సాధించడంపట్ల తెలంగాణఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తులు రాజకీయాలలో తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు అవసరం కాబట్టి పట్టబద్రులు ఆయనకు అవకాశం ఇచ్చారన్నారు మల్లన్న గెలుపు కోసం తెలంగాణఉద్యమకారుల ఫోరం మద్దతు పలికి గెలుపులోభాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నామని వారన్నారు,తీన్మార్ మల్లన్నను,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కల్వబోతున్నట్లు తెలిపారు.

## ఉపాధి హామీ చట్ట రక్షణకై జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



వ్యకాసఉపాధి హామీ చట్ట రక్షణ కోరుతూ ఈనెల 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అనేక పోరాటాల ద్వారా ఏర్పడిందని అలాంటి చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలను చేస్తుందన్నారు చట్ట రక్షణ కోసం మరియు తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి రాజ్యసభ సభ్యులు శివ దాసన్ అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ముఖ్య వక్తలుగా,హాజరవుతారని తెలిపారు ఉపాధి హామీ చట్టంలో గతంలో ఉన్న పద్ధతులను తీసివేస్తూ నూతన పద్ధతులను అవలంబిస్తూ కూలీలు పనులకు రాకుండా కొర్రీలు పెడుతున్నది రెండు పూటలా ఫోటోలు అప్లోడ్ చేస్తేనే వేతనాలు ఇస్తామని వేధింపులకు గురిచేస్తుంది పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో ఉంచడంతో కూలీలు తగ్గడం వల్ల చట్టాన్ని రద్దు చేయాలని,దురుద్దేశంతో ప్రభుత్వం ఉన్నది రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి 200 పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది ఈ సదస్సులో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం సంఘం మండల కార్యదర్శి కలుకూరి రామచందర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కందగట్ల సాయి రెడ్డి,కొండూరి సత్తయ్య,గండికోట నరసింహతదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులనుపరిశీలిస్తున్న..

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**తరంగాలు-ఎల్బీనగర్**

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీ నందు నూతనంగా నిర్మించదలచిన సీ.సీ.రోడ్డు పనులను అధికారులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితమే ఇక్కడ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని,కావున నూతన సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎక్కడ ఇబ్బందులు లేకుండా పనులు చేయాలని ఆదేశించారు. అలాగే అట్టి సీ.సీ.రోడ్డు పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని పనులు ప్రారంభం చేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,జీ.హెచ్.ఎం.సీ.అధికారులు రఫీ,ప్రజ్ఞ,గుంటి జంగయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యంజాల సుధాకర్,జనరల్ సెక్రెటరీ రామావత్ రవి నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్,వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ,సలహాదారులు గోపినాయక్,శోభమ్మ,హనుమంతు,నారాయణ,జాయింట్ సెక్రటరీ యాదగిరి,దేవేందర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పాడిపంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలి

-రైతుకు ఖరీఫ్ అంతా సుఖ సంతోషాలతో జీవించాలి
-ఘనంగా ఏరువాక చేయాలి
-వ్యవసాయ పనులకు మార్గదర్శి మృగశిర
-ఖమ్మం జిల్లా ప్రజలకు మృగశిర కార్తె పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



రుతు సంబంధ మైన మృగశిర కార్తె పండుగను పురస్కరించుకుని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఉభయ ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి ఈ మృగశిర కార్తె లో వచ్చే నైరుతి రుతుపవనాలతో రైతులు ఘనంగా ఏరువాకను ప్రారంభించి,సమృద్ధిగా పంటలు పండించాలని నామ ఆకాంక్షించారు. తొలకరి జల్లులు పులకరింతతో పుడమి పులకించి, పాడి పంటలు వృద్ధి చెందాలని, ఈ ఖరీఫ్ లో రైతులకు రుతు పవనాలు బాసటగా నిలిచి, సిరుల పంట రాసులతో అంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన లక్ష్యాలు సిద్ధించాలన్నారు. మృగశిర కార్తె వచ్చిందంటే రైతులకు, సమస్త ప్రాణ కోటికి , సకల జనుల కు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారని, ఈ కాలంలో రుతుపవనాలు వేగంగా విస్తరించి, పొలాలు దుక్కి దున్ని పంటలు వేస్తారని పేర్కొన్నారు. తొలకరి వర్షాలకు పుడమి పలకరించి, పంటలు సమృద్ధిగా పండుతాయని ఆకాంక్షించారు. వ్యవసాయ పనులు ప్రారంభానికి సూచనగా జరుపుకునే పండుగ కావడం వల్ల రైతులు భక్తి శ్రద్ధలతో ప్రకృతిని ఆరాదిస్తారని చెప్పారు. అన్నదాతలకు, గ్రామీణ ప్రజానీకానికి నిత్య జీవనోపయోగిగా, వ్యవసాయ పనులకు మార్గదర్శిగా ఈ కార్తె ఉపయోగపడుతుందని అన్నారు. భూమంతా చల్లబడు తుందన్నారు..వర్షాకాలంలో సోకే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నామ పేర్కొన్నారు.

## నీట్ పరీక్ష లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సత్కారం.

**తరంగాలు-ఆమనగల్లు**



ఆమనగల్లు పట్టణానికి చెందిన విద్యార్థిని పాపిశెట్టి దుర్గ నీట్ పరీక్ష లో సత్తా చాటింది. పరీక్షలో 637మార్కులు సాధించగా ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్ ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుర్గ ప్రతిభను కనియాడారు. ఈకార్యక్రమం వాసవి ఎడ్యుకేషన్ అద్యక్షుడు మండెం చంద్రశేఖర్,ఆర్యవైశ్య నాయకులు డాక్టర్ బికుమండ్ల శ్రీనివాస్,బిక్కుమండ్ల నర్సింహా,నటరాజ్ యాదయ్య,ఆకుతోట శ్రీనివాస్,అర్థం లక్ష్మయ్య,తల్లి తండ్రి పాపశెట్టిఅరవింద్ కల్యాణి,శ్వేత,కుమారస్వామి తదితరులు

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# గ్రూప్1 పరీక్షలు ఏర్పాట్లకు సర్వం సిద్ధం

-గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి
-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్/ తరంగాలు న్యూస్**
జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రోజున గ్రూప్ 1 పరీక్షల ఏర్పాట్లపైన జిల్లా కలెక్టర్ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడి లెనిన్ వత్సల్ టోప్పో, గ్రూప్ 1 రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గార్లు సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణ, విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో మొత్తం 12 సెంటర్లు ఉండగా మహబూబాద్ లో 7, తొర్రూర్ లో 5 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఏర్పాట్లలో 3 రూట్ల లో ఆరుగురు మంది రూట్ ఆఫీసర్స్ , 34 బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు ఉన్నారని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడి లెనిన్ వత్సల్ టోప్పొ గారు నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జూన్ 9 ఆదివారం నిర్వహించనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు 4412 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు వారికి ఇన్విజిలేషన్ ఏర్పాట్లలో భాగంగా 82 మందిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్స్ సెంటర్ అబ్జర్వర్లు గా ఇద్దరు, చీఫ్ సూపర్డెంట్ గా 12 మందిని ఏర్పాటు చేయడం జరిగిందని, బయోమెట్రిక్ ఇన్విజిలేషన్ కి 34 మందిని ఏర్పాటు చేయడం జరిగిందని చెకింగ్ స్క్వాడ్ ని 53 మందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్స్ లో టిజిపిఎస్సి నిబంధనలు పాటిస్తూ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించుటకు పరీక్ష కేంద్రం అధికారులు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఏదేని సందేహాలను నివృత్తి చేయుటకు టీజీపీఎస్సీ టోల్ ఫ్రీ నెంబర్ 79 95074803 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**టీజీపీఎస్సీ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష నిబంధనలు**
1. అభ్యర్థులు నలుపు మరియు నీలం రంగు బాల్ పెన్నులు మాత్రమే వినియోగించాలి. 2. ఒరిజినల్ తో కూడిన హాల్ టికెట్ ను మాత్రమే తీసుకువెళ్లాలి. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో హాల్ టికెట్ పై సూచించబడిన చోట ఫోటోను అతికించాలి. 3. కలర్ ప్రింటర్ తో ఏ4 సైజ్ పేపర్ పై ముద్రించ బడిన హాల్ టికెట్ను మాత్రమే అనుమతి కలదు. 4.పరీక్ష కేంద్రానికి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉదా. మొబైల్స్,వాచ్, తదితర పరికరాలు తీసుకు రాకూడదు. 5. బయోమెట్రిక్ థంబ్ ఇంప్రెషన్ ద్వారా అటెండెన్స్ తీసుకోబడును కావున మహిళలు చేతి వేళ్ళకు గోరెంటాకు లాంటివి పెట్టుకోకూడదు.ట 6. పరీక్షా కేంద్రానికి చెప్పులు మాత్రమే అనుమతి. 7. పరీక్షా కేంద్రాన్ని ఒక్కరోజు ముందే సందర్శించినట్లయితే పరీక్ష నిర్వహణ రోజున వెతికే అవసరం లేకుండా ఉంటుంది. 8. పరీక్షా కేంద్రాలు 9.30 గంటలకు ప్రారంభం అగును 9.ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు పరీక్ష నిర్వహించడం జరుగును. 10. అభ్యర్థుల పరీక్ష సమయం నిర్ధారించుటకు సెంటర్ ఇన్విజిలేటర్ చేతి గడియారం ధరించి రావచ్చు.. 11. పరీక్షకు హాజరయ్యు అభ్యర్థులు హాల్ టికెట్ పై మూడు నెలల లోపు దిగిన పాస్ ఫోటోస్ అతికించి తీసుకురావాలి. 12. పిడబ్ల్యుడి అభ్యర్థులకు వారి హాల్ టికెట్స్ లో పేర్కొన్న విధంగా పరీక్ష రాసేందుకు ఎక్కువ సమయానికి కేటాయిస్తారు. 13. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునుటకు www.tspsc.gov.in వెబ్ సైడ్ ద్వారా హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలి 14. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్లో ఫోటో సరిగా లేకపోతే అభ్యర్థి 3 పాస్ ఫోటోస్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా చివరి విద్యాభ్యాసం చేసిన సంస్థ యొక్క ప్రిన్సిపల్ / గెజిటెడ్ అధికారి చే ధృవీకరించి తీసుకురావాలి...15.పరీక్ష పూర్తి అయినప్పటికీ ఫలితాలు వచ్చే వరకు హెల్ టిక్కెట్ భద్రపరచుకోవాలి. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ నర్మదా, డిపిఓ హరిప్రసాద్ ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ ,డివైఎస్ ఓ అనిల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి బాలరాజు, ఎంప్లాయిమెంట్ అధికారి రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, అగ్రికల్చర్ అధికారి కె. అభిమన్యుడు వివిధ శాఖల అధికారులు, వివిధ మండలాల తహాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి
-సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ అధికారులు

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రభుత్వ పథకాలను,చట్టాలను పటిష్టంగా అమలు పరచడానికి నిరంతరం కలం కార్మికులుగా పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థలలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. సోమశేఖర్ శర్మను, అదేవిధంగా జిల్లాలిఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు కార్యాలయాల్లో కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ... ప్రజా శ్రేయస్సు దృష్ట్యా నిర్విరామంగా పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు స్పందిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించేందుకు సానుకూలంగా స్పందించారు. అందుకు అవసరమైన సర్క్యులర్ ను జారీ చేస్తామని, ప్రైవేటు, విద్యాసంస్థలు తక్షణమే జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించాలని ప్రయివేటు విద్యాసంస్థలకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, యూనియన్ జిల్లా నాయకులు శెట్టి రజినీకాంత్, మందుల ఉపేందర్, భాస్కర్, టీఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, షేక్. జానీ పాషా, తిరుపతిరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, మహిళా జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి, భారతి, ముత్యాల కోటేశ్వరరావు, ఉత్కంఠం శ్రీనివాస్, నాగరాజు, పి. పానకాలరావు, బండి కుమార్, తోట గణేష్, అంతోటి శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, యాదగిరి,బి.అప్పారావు, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, నగేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

## -మాతంగి దాస్



**తరంగాలు/మిర్యాలగూడ, ప్రతినిధి**
రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పత్రికల యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర చిన్న మధ్య తరహా దిన, మాస పత్రికల సంఘం అధ్యక్షుడు మాతంగి దాస్ పేర్కొన్నారు. శుక్రవారం నల్గొండ జరిగిన టిఎస్ఎండిపిఏ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని పటిష్టపరిచే విధంగా మార్గదర్శకాలు తయారు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న పత్రిక ఎడిటర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ%శీ%, సమాచార శాఖ మంత్రి, కమీషనర్ దృష్టికి తీసుకువెళ్తానని వివరించారు. చిన్న పత్రికలకు పెట్టుబడులు అధికమవుతున్నాయని ఆదాయం మాత్రం తగ్గిపోతుందని తెలిపారు. చిన్న తరహా పత్రికలను ప్రోత్సహించడంలో భాగంగా రెగ్యులర్ గా వివిధ పథకాల అమలుకు సంబంధించిన ప్రకటనలు, భూ ప్రకటనలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. గతంలో చిన్న పత్రికలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించడంలో టిఎస్ఎం డిపిఏ విశేష కృషి చేసిందని చెప్పారు.సంఘం పనితీరు పట్ల పలువురు రాష్ట్రస్థాయి అధికారులు, మరియు వివిధ సంఘాల యూనియన్ నాయకులు సైతం అభినందనలు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా చిన్న పత్రికల సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు, అందుకు యూనియన్ కూడా బాగా పనిచేస్తుందని చెప్పారు. గతంలో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను కూడా విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నిరంతరం జర్నలిస్టుల చిన్న పత్రికల సమస్యపై పోరాడుతున్న తమ సంఘం పట్ల పలువురు ఆకర్షితులవుతున్నారని, భవిష్యత్తులో జిల్లాల వారీగా క్యాంపు నిర్వహించి నూతన కమిటీలు వేస్తామన్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడు కోటగిరి దైవాదీనం మాట్లాడుతూ చిన్న పత్రికల ఎడిటర్ల జీవన విధానం సర్వసాధారణంగా ఉంటుందని, ఆదాయం తక్కువ పెట్టుబడులు ఎక్కువగా ఉంటాయని ఈ సందర్భంగా ప్రైవేట్ రంగ%శీ% నుంచి వచ్చే ప్రకటనలే ఆధారంగా నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలు పూర్తిస్థాయిలో సరిపోవటం లేదని చిన్న పత్రికల ప్రోత్సాహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రకటనలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎండిపిఏ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ మక్సుద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అహమ్మద్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాసరావు, సోమారపు యాదయ్య, కోటగిరి చంద్రశేఖర్, ఫ్లాష్ ఇండియా ఎడిటర్ శ్రీనివాస్, యువ తెలంగాణ ఎడిటర్ శ్రీనివాస్, పైలం పత్రిక ఎడిటర్ పేర్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు


# ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న విజయం

- అంబరాన్నంటిన సంబరాలు...



**తరంగాలు ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం**
ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఘన విజయం సాధించటంతో అశ్వరావుపేట మల్లన్న టీం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అశ్వరావుపేట పట్టణ ఎంపీటీసీ వేముల భారతీ ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు పంది ప్రసాద్ గౌడ్,ఉలవల శ్రీనివాస్ టీం సభ్యులు, శ్రీనివాస్ పట్టణంలోని ప్రతి ఒక్క ఓటర్ ని కలిసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న విజయంతో విద్యావంతులకు రానున్న రోజుల్లో ఎంతో మేలు జరుగుతుందని వారి తరఫున పోరాడడానికి సరైన ఆయుధాన్ని వెతికి ఓటు వేశారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న గెలిచినందుకు ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సంబరాలు





**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శుక్రవారం వెలువడిన పలితాలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని ఓడించి విజయ కేతనం ఎగురవేసిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న 18000 ఓట్ల పైగా మెజారిటీతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందిన సందర్భంగా తీన్మార్ మల్లన్న గెలుపును హర్షిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు చేసుకున్న కాంగ్రెస్,యువజన కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు. మండల కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలను నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమరయ్య





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిఆర్డిఏ ఇల్లంద క్లస్టర్ కోఆర్డినేటర్ గోలి కొమరయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లిలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులకు పచ్చదనాన్ని పెంచు పర్యావరణాన్ని పరిరక్షించు అనే నినాదంతో నిర్వహించిన అవగాహన సదస్సులో కొమరయ్య పాల్గొని మాట్లాడారు. ముందుగా ఉప్పరపల్లి-వరంగల్ ప్రధాన రహదారిపై మహిళలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ వేణు, పంచాయితీ కార్యదర్శి దేవేందర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్లు కట్ట రజిత, దాడి భవాని, వివో ప్రతినిధులు అనిత ,యాకలక్ష్మి, సునీత, సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి సరోజన కారోబర్ సారయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# గ్రూప్ – I ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు.

- జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లలో పరీక్ష రాయనున్న 4412 మంది అభ్యర్థులు..
-బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది,
-ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దు,
- గ్రూప్ -× ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐ.పి.ఎస్



**మహబూబాబాద్/ తరంగాలు న్యూస్**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐ.పి.ఎస్ మాట్లాడుతూ...తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 12 సెంటర్లలో మొత్తం 4412 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సేవలకు గాను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఉంటారని, రెండు, మూడు సెంటర్లకు ఒక అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. ఎగ్జామ్స్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచనలు చేశామన్నారు. గ్రూప్-1 ఎగ్జామ్ రాసే అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా టి.జి.ఆర్టీసీ డిపార్ట్మెంట్ వారు ప్రతి సెంటర్ కు స్పెషల్ బస్సులు నడపడం జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరీఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు.

**అభ్యర్థులకు సూచనలు:-**

పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు. ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు. హాల్ టికెట్ పై ఒక ప్రస్తుత పాస్ ఫోటో అతికించాలి, అలాగే హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసి ఉంటుంది. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్,అనాలాగ్ వాచ్, కాలిక్యులేటర్స్, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్, షూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలుగా ఉంటుంది అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఎంపీ కడియం కావ్య ను కలిసిన...

### - ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను కలిసి మెమోరాండం ను సమర్పించాలని పిలుపును ఇవ్వడం జరిగింది. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపును అనుసరించి ముందస్తుగానే భారత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న కడియం కావ్యను కలిసి ఐసీఈయూ డివిజన్ నాయకత్వం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయం సాధించిన కడియం కావ్యను ఐసీఈయూ వరంగల్ డివిజన్ నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలపడం జరిగింది. మెమోరాండంలో తెలిపిన విధంగా ఎల్ఐసి సంస్థను ప్రభుత్వ రంగంలోనే ఉండేలా, భవిష్యత్తులో ఎల్ఐసి ని డిజ్ఇన్వెస్ట్ మెంటు చేయకుండా చూడాలని వారి మద్దతును కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ బి శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కామ్రేడ్ సదత్ అలీ, కోశాధికారి రేష్మ, సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ చంద్రశేఖర్, కామ్రేడ్ సంధ్యారాణి, కా?శ్రీమికర్ రెడ్డి, కామ్రేడ్ వీ.కళ్యాణి, కామ్రేడ్ టీ రవీందర్ , ఎం ఎస్ ఎన్ మూర్తి లతో పాటు ఇతర ఐసీఈయూ సభ్యులు తదితరులు పాల్గొన్నారు కామ్రేడ్ ఎం ప్రభాకం ప్రధాన కార్యదర్శి వరంగల్ డివిజన్

## ఎంపీ కడియం కావ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు....



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటి వద్ద ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించిన ఎంపీ కడియం కావ్య ను వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని పలువురు నాయకులు ,కార్యకర్తలు అభిమానులు, ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి ,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గామఫౌండేషన్ ఆధ్వర్యం లో ప్రజలకూ అవగాహన



**తరంగాలు-నాగర్ కర్నూల్**

లింగాల మండలం దాతారం గ్రామంలో ప్రజలకూ అవగాహన కల్పించారు. తెల్ల రేషన్ కార్డ్ ఉన్న, ప్రతి,కుటుంబా సభ్యులూ ఒక్కొక్కరు గామ ఫౌండేషన్, ట్రస్టులో, 500 రూపాయలు, చెల్లిస్తే, ప్రతి నెల, ఉచితంగా, ఆరు రకాల, వంట సరుకుల తో పాటు కుటుంబం లో యజమానికి 1000ఆర్థిక సహాయం. వంట సరుకులు ఇస్తామని, నాగర్ కర్నూల్ జిల్లా డి సి ఓ, ఎం శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుమ్మకొండ జంగమ్మ, గ్రామ ప్రజలు సహదేవ్, ఎస్ ఎం సి ఛైర్మన్ సోమయ్య, మంతమ్మ, లక్ష్మమ్మ, వెంకటయ్య, ఎర్ర బాలయ్య, బుపతయ్, సురేశ్ గౌడ్, మంతయ తదితరులు పల్గొనరు.

## గ్రూప్ వన్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో హాజరవ్వాలి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

జూన్ 9న (ఆదివారం) ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి 10.00 వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని, ఉదయం 9.30 గంటల లోపే పరీక్షా కేంద్రం చేరుకోవాలని, ఉదయం 10.00 గంటల సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని అన్నారు. అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలని సూచించారు. బయోమెట్రిక్ 9.30 గంటల నుండి ప్రారంభించబడునని, అభ్యర్థులు బయోమెట్రిక్ వేయకుండా పరీక్షా కేంద్రం వదిలి వెళ్లరాదని, అభ్యర్థులు చేతి వేళ్ళపై ఎలాంటి మెహంది, టాటూలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే ముందు తమ హాల్ టికెట్ పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా అతికించాలని, ఈ ఫోటో 3 నెలల లోపు దిగినదే అయి ఉండాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్ పై ఫోటో అతికించకపోతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని, ఈ నిబంధనను హాల్ టికెట్ లో పొందు పరిచినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఒకరోజు ముందుగా అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం వెళ్లి, చూసుకోవాలన్నారు. జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలలో 18403 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు, చేతి గడియారాలు వెంట తీసుకొని రావద్దని, షూస్ ధరించి రావద్దని, పరీక్షా కేంద్రములోకి వెళ్ళిన అభ్యర్థి పరిక్షా సమయం ముగిసేంతవరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్ళుటకు అనుమతించబడరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

## మాదిగ సంఘాలు పెట్టుకొని సాధించిందేమిటి

-ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి...
-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్....



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

రాష్ట్ర వ్యాప్తంగా అనేక మాదిగ సంఘాలు ఏర్పాటు చేసుకొని ఈ రాష్ట్రంలో మనం ఏం సాధించామో మనమంతా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో , తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు పార్లమెంట్ లో మాదిగల ప్రాతినిధ్యం లేకుండా ఏ రోజు లేదు.కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 80 లక్షల మంది జనాభా కలిగిన సామాజిక వర్గం అయినప్పటికీ ఒక్క పార్లమెంట్ స్థానాన్ని సాధించకపోవడం అనేది మన జాతికి అవమానకరం అని అభిప్రాయం వ్యక్త పరిచారు.మాదిగ సామాజిక వర్గం పేరుతో సంఘాలు నడుపుతున్న నా జాతి నాయకులు జాతికి తక్కువ రాజకీయాలకు ఎక్కువ అన్నట్లుగా పని చేశారు. తప్ప జాతి పరువు ఏమవుతుంది మన అస్తిత్వం , ఉనికి ఏమైపోతుందో ఒక్కసారి కూడా ఆలోచించలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరికి వారే , ఏ సంఘానికి ఆ సంఘమే నాదే నడవాలి అనే ధోరణితో వెళ్ళారే తప్ప నాజాతి పరిస్థితి ఏమిటి అని ఒక్కరూ కూడా ఆలోచించలేక పోయారు అందరినీ కలుపుకొని పోవడంలో విఫలం అయ్యారు. మేధావి వర్గం అని చెప్పుకునే వారు కూడా జాతి ఉనికిని కాపాడటంలో ఎలాంటి చొరవ తీసుకోలేదు. ఏ సంఘ నాయకుడు అయినా ముందు పార్టీల కోసమే సంఘాలను ఏర్పాటు చేసుకున్నట్లు కనపడింది తప్ప జాతికోసం ఏర్పడ్డ సంఘాలుగా ఈ ఎన్నికల్లో కనపడలేదు.

ఇప్పటికైనా మాదిగ సంఘాల నాయకులు , యువకులు, మేదావులు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.రానున్న 5 సంవత్సరాలు జాతి సంఘాల నాయకులము గా ఉన్న వారందరము జాతికి ద్రోహం చేసిన వారిగానే ఉంటాము తప్ప వేరే ఏమీ లేదన్నారు.తక్కువ సంఖ్య గల కులాలను , కుల సంఘాలను చూసైనా మనలో మారు రావాలని ఐక్యంగా అందము కలిసి పోతేనే రాబోవు రోజుల్లో మాదిగ జాతికి మనుగడ ఉంటుంది తప్ప ఇలాగే కొనసాగితే ఇంకా అవమానాలు ఎన్నో ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# ఎన్‌డిఎ పక్షనేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

**-రాజ్‌నాథ్ ప్రతిపాదనకు అమిత్ షా మద్దతు**
**-మద్దతు తెలిపిన ఎన్‌డిఎ నేతలు బాబు, నితీశ్ తదితరులు**
**-మోడీ విజినరీ నేత అంటూ చంద్రబాబు పొగడ్తలు**
**-దేశానికి సరైన సమయంలో దొరికి సరైన నేత అంటూ కితాబు,**




ఎన్డీయే పక్ష నేతగా నరేంద్ర మోడీ మూడోసారి ఎన్నికయ్యాడు.పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎన్డీయే పార్లమెంటరీ పక్ష సమావేశంలో ఎన్డీయే కూటమి ఈ మేరకు మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్డీయే పక్ష నేతగా మోడీ పేరును రాజనాధ్ సింగ్ ప్రతిపాదించగా అమిత్ షా, గడ్కరీ, కుమారస్వామి, చంద్రబాబు,నితీశ్ కుమార్ తదితర ఎన్డీఏ నేతలు బలపరిచారు. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ ప్రతిపాదనకు నూతన ఎంపీలు అందరూ ఆమోదం తెలిపారు. దీంతో మూడోసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగుమమైంది. ఈ ప్రతిపాదనను ఎన్‌డిఎ నేతలు రాష్ట్రపతి ముర్మకు అందచేస్తారు. ఈ నెల 9న సాయంత్రం 6 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మోడీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. నరేంద్ర మోడీ అంతర్జాతీయంగా దేశానికి ప్రతిష్ట తీసుకొచ్చారని అన్నారు చంద్రబాబు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోడీ నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. మోడీ నేతృత్వంలో భారత్ అగ్రదేశంగా ఎదుగుతుందని అన్నారు. ఏం సాధించాలన్న విజన్ కావాలని, మోడీ విజన్ ఉన్న నాయకుడని అన్నారు. భారత్ అగ్రదేశంగా ఎదగటానికి ఇది గొప్ప అవకాశం ఉందని అన్నారు. మొదటి నుండి ఎన్డీయేతో టీడీపీకి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. తనకు ఏ ఇజాలు తెలియవని, మానవత్వమే తన ఇజం అని ఎన్టీఆర్ అన్నారని గుర్తు చేశారు. తన జీవితంలోనే ఇదొక గొప్ప సందర్భమని అన్నారు. ఎన్నికల సమయంలో కీలక ప్రచార సభల కోసం మోడీ వచ్చారని అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌కు సరైన సమయంలో సరైన నాయకుడు దొరికారని, ఆయన నరేంద్ర మోదీ అని చంద్రబాబు పొగిడారు. నరేంద్ర మోదీకి విజన్, ఉత్సాహం ఉన్నాయని, పరిపూర్ణ కార్యదక్షత కలిగిన నాయకుడని అన్నారు. తన విధానాలన్నింటినీ నిజమైన స్ఫూర్తితో అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం భారత్‌కు చాలా మంచి అవకాశమని, ఇప్పుడు మిస్ అయితే ఎప్పటికీ నష్టపోతామని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

'ఎన్డీయేను అధికారంలోకి తీసుకురావడానికి మోదీ రేయింబవళ్లు కష్టపడ్డారు. ఎన్డీఏ అద్భుత మెజారిటీ సాధించింది. ఎంతోమంది నేతలను చూశాను కానీ మోదీ లాంటి పవర్‌ఫుల్ నేతలను ఎక్కడా చూడలేదు. ఏపీలో మోదీ కీలక ప్రచార సభలకు హాజరయ్యారు. మేకిన్ ఇండియా విజన్‌తో దేశాన్ని ముందుండి నడిపించారు. మోదీ విజన్ వల్లే దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. అంతర్జాతీయ స్థాయిలోనూ భారత్ పేరు ప్రఖ్యాతులను మోదీ ఇనుమడింపజేశారు' అని చంద్రబాబు ప్రశంసించారు. మోదీ విజన్, సమర్థత దేశానికి ఎంతో అవసరని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి మోదీ ఎన్నో అద్భుత విజయాలు అందించారని, దేశంలో యువశక్తి ఐటీ రంగంలో దూసుకుపోతోందని ప్రస్తావించారు. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు మోదీ నాయకత్వం వహిస్తున్నారని, ఏం సాధించాలన్నా ఒక విజన్ ఉండాలని, మోదీ విజన్ ఉన్న నాయకుడని చంద్రబాబు మెచ్చుకున్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నూతన ఎంపీలు అందరినీ ఆయన అభినందించారు.



## మోదీ నాయకత్వానికి జనసేన మద్దతు

**-దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అంటూ పవన్ కితాబు**
**-పవన్ తుఫాన్ అంటూ మోడీ ప్రశంసలు**



న్యూఢిల్లీ,

దేశానికి మోదీ ఒక స్ఫూర్తి అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగిన ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పవన్ మాట్లాడుతూ.. మోదీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మోదీ స్ఫూర్తితో ఏపీలో అద్భుత విజయం సాధించామన్నారు. మోదీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోదీకి తమ పూర్తి మద్దతును పవన్ తెలిపారు.ప్రధాని మోదీ నాయకత్వానికి జనసేన పార్టీ మద్దతిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. విజనరీ నాయకుల బాటలో పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 'జనసేన తరఫున మోదీకి హృదయపూర్వక శుభాకాంక్షలు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. మోదీ ప్రధానిగా ఉన్నంత వరకు ఏ దేశానికీ భారత్ తలొగ్గదు. మీ నేతృత్వంలో పనిచేయడాన్ని గర్వంగా భావిస్తున్నాం' అని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసలు కురిపించారు. ఇక్కడ కూర్చున్న వ్యక్తి పవన్ కాదు తుపాను అని ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాది రాష్ట్రాల గురించి ప్రస్తావించిన సందర్భంగా ఏపీ నేతలను కొనియాడారు. పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. కూటమి లోక్‌సభా పక్షనేతగా మోదీ పేరును భాజపా నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. భాగస్వామ్య పార్టీలు దీనికి మద్దతు పలుకుతూ మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఏపీలో దక్కిన విజయం ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిందన్నారు. చంద్రబాబుతో కలిసి చరిత్రాత్మక విజయం సాధించామన్న ఆయన..ఆ సమావేశంలోనే ఉన్న పవన్‌ను అభినందించారు.

## అద్వానీని కలసి ఆశీర్వాదం తీసుకున్న మోడీ



న్యూఢిల్లీ,

ఎన్డీయే లోక్‌సభాపక్ష నేతగా ఎన్నికైన నరేంద్ర మోదీ భాజపా కురువృద్ధుడు ఎల్.కె.అద్వాణీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసిన తర్వాత నేరుగా ఆయన ఇంటికివెళ్లిన మోదీ... వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతున్న విషయాన్ని ఆయనకు స్వయంగా చెప్పారు. ఇద్దరు నేతలూ వివిధ అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అక్కడి నుంచి పార్టీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఇంటికి వెళ్లిన మోదీ.. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్డీయే కూటమి నేతలతో కలిసి మోదీ మరికాసేపట్లో రాష్ట్రపతి భవన్‌కు చేరుకోనున్నారు. తమ వద్ద ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యా బలం ఉందని చెబుతూ.. అవకాశం ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేయనున్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో నరేంద్ర మోదీని లోక్‌సభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే. తాజా సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో విజయం సాధించింది. అయితే, మిత్రపక్షాలతో కలిసి 293 స్థానాలను సొంతం చేసుకొని ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది.

## కాళ్లకు నమస్కరించబోయిన నితీశ్

**-సున్నితంగా తిరస్కరించిన మోదీ**
**-పార్లమెంట్ హాలులో ఆసక్తికర సన్నివేశం**



న్యూఢిల్లీ,

లోక్‌సభ ఎన్నికలు-2024లో ఎన్డీఏ (ఔఆం) మ్యాజిక్ ఫిగర్‌ను మించి 293 స్థానాలను కైవసం చేసుకోవడంతో.. మూడోసారి ప్రభుత్వ ఏర్పాటు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే.. ఆ కూటమి ఎంపీలు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా.. ఓ ఆసక్తికరమైన సన్నివేశం చోటు చేసుకుంది. ఎన్డీఏ కూటమి నాయకుడిగా నరేంద్ర మోదీకి మద్దతు తెలియజేసేందుకు నితీశ్ కుమార్ లేచి వెళ్లి మాట్లాడారు. అనంతరం తన సీట్లోకి వెళ్తున్నప్పుడు.. మోదీతో చేతులు కలిపి, ఆయన పాదాలను తాకేందుకు ప్రయత్నించారు. అయితే.. తన పాదాల్ని తాకొద్దని మోదీ సున్నితంగా తిరస్కరిస్తూ నితీశ్‌తో కరచాలనం చేశారు. ఆ సమయంలో ఇద్దరూ చిరునవ్వు చిందిస్తూ కనిపించారు. అంతకుముందు నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. ఏ సందర్భంలోనైనా తాను ప్రధాని మోదీతోనే ఉంటానని నొక్కి చెప్పారు. ఇండియా కూటమి నేతలు ఈసారి పొరపాటున గెలిచారని.. దేశం కోసం వాళ్లు ఏమీ చేయలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో వాళ్లందరూ కచ్చితంగా ఓడిపోతారని జోస్యం చెప్పారు. దేశం ఇకపై బృహత్తర ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగుతుందని.. మోదీ నేతృత్వంలో తామంతా కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ పదేళ్ల కాలంలో దేశం కోసం మోదీ ఎంతో చేశారన్నారు. ఎన్డీఏ పక్షాలన్నీ ఏకతాటిపైకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదివారం మోదీ ప్రధానిగా ప్రమాణం చేయబోతున్నారని, కానీ ఇవాళే ఆయన ప్రమాణస్వీకారం చేయాలని తాను కోరుకుంటున్నానని నితీశ్ చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా.. ఢిల్లీలోని పాత పార్లమెంట్ భవనంలో ఎన్డీఏ కూటమి ఎంపీలతో పాటు ఎన్డీఏ పార్టీల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మోదీ నాయకత్వానికి లాంఛనంగా ఆమోదముద్ర వేశారు. ఈ భేటీ అనంతరం చంద్రబాబు, నీతీశ్‌కుమార్ సహా పలువురు అగ్రనేతలతో కలిసి.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో మోదీ సమావేశం అవుతారు. ఎన్డీయేకు మద్దతిస్తున్న ఎంపీల జాబితాను, మద్దతు లేఖలను సమర్పిస్తూ.. తన నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమివ్వాలని కోరుతారు.

## మంత్రి పదవుల పేరుతో బురిడీ కొట్టిస్తారు

**-ఎన్‌డిఎ సమావేశంలో మోదీ హెచ్చరిక**



న్యూఢిల్లీ,

తమ కూటమి నాయకుడిగా నరేంద్ర మోదీని ఎన్డీయే నేతలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనిపై మోదీ మాట్లాడుతూ.. తన మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే క్యాబినెట్ బెర్త్‌ల విషయంలో బురిడీ కొట్టించేవారుంటారని జాగ్రత్త అని చెప్పారు. ఈసందర్భంగా ఆయన చెప్పిన మాటలతో కూటమి ఎంపీలంతా చిరునవ్వులు చిందించారు. కొంతమంది మీ దగ్గరకు వచ్చి, క్యాబినెట్ బెర్త్ ఇప్పిస్తామని చెప్తారు. టెక్నాలజీ ఏ స్థాయిలో ఉందంటే.. నా సంతకాలతో ఉన్న జాబితా బయటకు రావొచ్చు. ఇలాంటి చర్యలతో ఎలాంటి ప్రయోజనం ఉండదు. అలాంటి కుట్రలకు చిక్కొద్దని ఎంపీలను కోరుతున్నాను. ఈ విషయంలో విపక్ష కూటమికి డబుల్ పీహెచ్‌డీ ఉంది. వారు తమ నైపుణ్యాలను ఉపయోగించే అవకాశం ఉంటుంది. వదంతులకు దూరంగా ఉండండి. సంచలనాల కోసం చేసే ఇలాంటి ప్రయత్నాలతో దేశాన్ని నడపించలేం' అని నవ్వుతూనే హెచ్చరిక చేశారు. నకిలీ సమాచార వ్యాప్తిని ఉద్దేశించే ఆయన ఈవిధంగా స్పందించారు. ఇక ఈ ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఔఆం అంటే 'న్యూ ఇండియా, డెవలప్‌డ్ ఇండియా, ఆస్పిరేషనల్ ఇండియా' అని కొత్త అర్థం చెప్పారు. విపక్ష నేతలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఇప్పటికీ తన శక్తి సామర్థ్యాలను తెలుసుకునే ప్రయత్నం చేయట్లేదని ఎద్దేవా చేశారు. మరో పదేళ్లయినా ఆ పార్టీ 100 స్థానాల మార్క్‌ను దాటలేదు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.






# ఫిమేల్ లీడ్ రోల్‌లో 'మ్యాడ్' హీరోయిన్..

## -'8 వసంతాలు' ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ యువ దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం '8 వసంతాలు' . దాదాపు 6 సంవత్సరాల తర్వాత మెగాఫోన్ పట్టిన ఈ దర్శకుడు ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇక '8 వసంతాలు' . సినిమాను టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తుండగా.. తాజాగా ఫస్ట్ లుక్‌తో పాటు కథానాయికను రివీల్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో మ్యాడ్ చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న అనంతిక సనిల్ కుమార్ శుద్ధి అయోధ్య అనే పాత్రలో నటించబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీనితో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ వదిలారు. ఇక ఈ పోస్టర్‌కు ఆమె కదిలే కవిత్వం అంటూ క్యాప్షన్ ఇచ్చారు ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 365 రోజులని అంకెలతో కొలిస్తే ఒక సంవత్సరం%ొ% అదే అనుభవాలతో కొలిస్తే ఒక వసంతం. 8 వసంతాలు అంటే '8 స్ప్రింగ్స్' ఇది 8 సంవత్సరాల కాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం, ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని ఎక్స్ ప్లోర్ చేయనుంది.



# కియారా అందానికి కారణమిదా?

## -'గేమ్ ఛేంజర్' బ్యూటీ డైట్ టిప్స్ ఇవిగో

సిల్వర్ స్క్రీన్ పై అందంగా, స్లిమ్ గా కనిపించాలనుకుంటారు హీరోయిన్లు. ఇందుకోసం జిమ్ లో కఠినమైన కసరత్తులు చేస్తారు. అలాగే స్వీట్స్ తదితర పదార్థాలు తినకుండా నోరు కట్టేసుకుంటారు అయితే డైట్ టిప్స్ అనేవి ఒక్కొక్కరు ఒక్కోలా ఫాలో అవుతుంటారు. అలా అందంగా, నాజూకుగా కనిపించేందుకు తానేం చేస్తారో ఇటీవల ఓ సందర్భంలో చెప్పుకొచ్చింది కియారా అద్వానీ నేను ఎంత త్వరగా బరువు పెరగగలనో అంతే త్వరగా తగ్గగలను. బరువు పెరగడం, తగ్గడం రెండూ నాకు తేలికే. డ్యాన్స్, స్విమ్ చేయడం నాకు చాలా ఇష్టం 'ఎప్పుడైతే సినిమా ఇండస్ట్రీలోకి వచ్చానో అప్పట్నుంచి డ్యాన్సింగ్, స్విమ్మింగ్ ను నేను నా లైఫ్ స్టైల్ లో భాగంగా ప్లాన్ చేసుకుని చేస్తున్నాను' అని చెబుతోంది కియారా ఇంకా తన ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడుతూ.. నచ్చిన ఆహారాన్ని అతిగా తినడం కానీ, ఉపవాసాలు చేయడం వంటివి పాటించనని చెప్పుకొచ్చిందీ అందాల తార మసాలా ఎక్కువగా ఉండని ఫుడ్ ఎక్కువగా తింటానని, ఇంటి భోజనం తినడానికే ఎక్కువగా ప్రాధాన్యమిస్తానంటోంది కియారా. రామ్ చరణ్ తో ఆమె నటిస్తోన్న గేమ్ ఛేంజర్ సినిమా త్వరలోనే రిలీజ్ కానుంది




# విదేశాల్లో కల్కి క్రేజీ అదుర్స్

## విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల బుకింగ్

సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో ఈ సినిమా జూన్ 26నే విడుదల కానుంది. అక్కడ దీని అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విదేశాల్లో ఈ చిత్రాన్ని 124 లోకేషన్లలో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు 116 థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా ఒక్కరోజులోనే 4933 టికెట్స్ అమ్ముడయ్యాయి. త్వరలోనే థియేటర్ల సంఖ్య పెంచనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన బ్లాగ్‌లో షేర్ చేసిన ఓ అప్‌డేట్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. 'మరో బిజీ డే. నా అప్‌కమింగ్ సినిమాలోని పాటకు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నాను. త్వరలోనే అది మీ ముందుకు రానుంది' అని తెలిపారు. దీంతో కల్కి (ఐజీ÷ఖతి 2898 ంఆ) పోస్ట్ ప్రొడక్షన్ పనులే అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రబృందం కూడా అమితాబ్‌కు సంబంధించిన కొత్త పోస్టర్‌ను పంచుకొని జూన్ 10న ట్రైలర్ రానున్నట్లు తెలిపింది. ప్రభాస్ (ఖసజీశితజీబ) సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# బయట కూడా అలాంటి అమ్మాయినే అనుకుంటున్నారు.

## - పొలిమేర హీరోయిన్

పొలిమేర.. కరోనా సమయంలో ఓటీటీ వేదికగా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. చేతబడి నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను భయపెట్టిస్తూనే మెప్పించింది. ఇక ఈ సినిమా ద్వారా నటిగా మంచి పేరు సంపాదించుకుంది తెలుగమ్మాయి కామాక్షి భాస్కర్ల. అప్పటి వరకు కొందరికీ మాత్రమే తెలిసిన కామాక్షి ఈ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఈ సినిమాలో డీ గ్లామర్ పాత్రలో, తనదైన నటనతో మెప్పించిందీ చిన్నది పొలిమేర.. కరోనా సమయంలో ఓటీటీ వేదికగా విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. చేతబడి నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను భయపెట్టిస్తూనే మెప్పించింది. ఇక ఈ సినిమా ద్వారా నటిగా మంచి పేరు సంపాదించుకుంది తెలుగమ్మాయి కామాక్షి భాస్కర్ల. అప్పటి వరకు కొందరికీ మాత్రమే తెలిసిన కామాక్షి ఈ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. ఈ సినిమాలో డీ గ్లామర్ పాత్రలో, తనదైన నటనతో మెప్పించిందీ చిన్నది తన ప్రొఫైల్ చూసిన వారు గ్లామర్‌గా లేదంటూ కామెంట్స్ చేశారన్న కామాక్షి.. పర్ఫార్మ్ చేస్తున్నా కూడా గ్లామర్ గురించే మాట్లాడుతున్నారని వాపోయింది. యాక్టింగ్ చేయకపోతే చేయలేదని, చేస్తున్నప్పుడు ఇలా మాట్లాడడం ఏంటని కామాక్షి ప్రశ్నించింది. కానీ తాను ఈ నిజాన్ని యాక్సెప్ట్ చేశానని, ఇది ఒక్క రోజులో మారే విషయం కాదని చెప్పుకొచ్చింది కామాక్షి.





# మనసులోని మాటలు చెప్పేస్తున్న ఆలియా

ఆలియా ఇప్పుడు జస్ట్ బాలీవుడ్‌కే పరిమితం కాదలచుకోవడం లేదు. తన కెరీర్‌ని అన్ని లాంగ్వేజెస్‌లోనూ విస్తరించాలని అనుకుంటున్నారు. టాప్ ఎండ్‌లో హాలీవుడ్ ఉన్నా, రీజినల్ లాంగ్వేజెస్ మీద కూడా స్పెషల్ ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు ఆలియా మనసులో ఏముంది? ఇంతకు ముందు ఆచితూచి మాట్లాడే ఈ బ్యూటీ ఇప్పుడెందుకు గట్టిగా వాయిస్ వినిపిస్తున్నారు.? ఇంతకు ముందయితే 'నా అభిప్రాయం ఇది' అని ఆలియా అంత పక్కాగా చెప్పడానికి ఇష్టపడేవారు కాదు మధ్యేమార్గంగా మాట్లాడుతూ వాక్చాతుర్యంతో నవ్విస్తూ సందర్భాన్ని దాటేయడానికే ట్రై చేసేవారు. కానీ ఇప్పుడు ఆలియాలో మెచ్యూరిటీ బాగా కనిపిస్తోందని అంటున్నారు క్రిటిక్స్. ఏ విషయాన్నైనా కుండ బద్దలు కొట్టినట్టు చెబుతున్నారనే ప్రశంసలు అందుతున్నాయి మిసెస్ రణ్‌బీర్ కపూర్‌కి. భిన్నమైన పాత్రలు చేస్తేనే ప్రేక్షకులకు చేరువవుతామని అంటున్నారు ఆలియా తన దగ్గరకు స్క్రిప్ట్ రాగానే తాను గమనించే ఫస్ట్ విషయం కూడా అదేనని చెబుతున్నారు. తాను అన్ని లాంగ్వేజెస్‌లోనూ సినిమాలను ఎప్పటికప్పుడు వాచ్ చేస్తానని అన్నారు ఏ పాత్ర నచ్చినా నోట్ చేసుకుంటారట ఈ బ్యూటీ. తనకు రీజినల్ లాంగ్వేజెస్ రాకపోయినా ఆయా కేరక్టర్ల భావోద్వేగాలకు కనెక్ట్ అవుతానని అంటున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**